## పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత



వైష్ణవికి ఫోన్ అందజేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

బిజినేపల్లి, మార్చి 14 : మండల కేంద్రానికి చెందిన వైష్ణవి శుక్రవారం మహబూబ్‌నగర్ నుంచి బిజినేపల్లికి 7055 నెంబర్ బస్సులో రావడం జరిగింది. కాగా బిజినేపల్లి బస్టాండ్‌కు రాగానే తన ఫోన్‌ను బస్సులో మరిచిపోయి బస్సు దిగింది. దీంతో గమనించిన కండక్టర్ జహంగీర్ నాగర్‌కర్నూల్ కంట్రోల్ రూమ్‌లో ఫోన్‌ను అప్పగించారు. ఫోన్ పోగొట్టుకున్న విషయాన్ని గమనించిన వైష్ణవి నాగర్‌కర్నూల్‌కు వెళ్లి ఆర్టీసీ అధికారులను అడుగగా, విచారించి వెంటనే ఆమెఫోన్‌ను పరశురాం, బాబూరావు తిరిగి ఇచ్చి మానవత్వం చాటుకున్నారు.

## ఈదమ్మ ఆలయాన్ని దర్శించుకొన్న మాజీ ఎమ్మెల్యే



ఈదమ్మతల్లి ఆలయంలో హోమం చేస్తున్న మాజీఎమ్మెల్యే బీరం దంపతులు

కొల్లాపూర్ రూరల్, మార్చి 14: పట్టణ కేంద్రంలోని వెలసిన ఈదమ్మ తల్లి ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిరెడ్డి దంపతుల శుక్రవారం మండలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హోమం నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నరేందర్ రెడ్డి, కాటం జంబులయ్య , బిజ్జవేణు, నర్సింహ, సురేందర్‌రావు, వెంకటస్వామి, మహిళలు, ప్రజలు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలను నిర్మించండి

కొల్లాపూర్ రూరల్, మార్చి 14 : మండలంలోని నార్లాపూర్‌లో దళితవాడలో రోడ్డుసరిగ్గా లేక పోవడంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు దళిత కాలనీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకొని, గెలిచి ఏడాది పూర్తయిన ఎలాంటి పనులు చేయించడం లేదని వారు విమర్శించారు. అలాగేనార్లాపూర్‌లో రోడ్డు సౌకర్యం కూడా సరిగ్గా లేదని, గ్రామంలో సీసీరోడ్లు, సైడ్ డ్రెయినేజీలు ప్రభుత్వం నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కవయిత్రి మొల్లమాంబ జయంతి



జూపల్లిలో మొల్లమాంబ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

చారకొండ, మార్చి 14 : మండలంలోని జూపల్లిలో శుక్రవారం శాలివాహన సంఘం ఆధ్వర్యంలో తొలి తెలుగు కవయిత్రి మొల్ల మాంబ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కవయిత్రి మొల్ల మాంబ చిత్రపటానికి ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రామాయణాన్ని సంస్కృతం నుంచి తెలుగులో రచించిందన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బాలస్వామి, గోపాల్, హుస్సేన్, జంగయ్య, ఆంజనేయులు, నరేశ్, మహేశ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బిజినేపల్లి, మార్చి 14 : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడ మృతి చెందిన ఘటన మండలంలోని శాయిన్‌పల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు వివరాల ప్రకారం.. మండలంలోని వెల్గొండకు చెందిన రమేశ్ (38) స్నేహితులతో కలిసి ద్విచక్రవాహనంపై వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలం బుద్దారం గ్రామం నుంచి బిజినేపల్లికి వచ్చారన్నారు. కాగా శాయిన్‌పల్లి గ్రామంలో ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్ వద్ద బైక్ అదుపుతప్పి రమేశ్ కిందపడడంతో అక్కడికక్కడే మృతి చెందగా మరోవ్యక్తికి గాయాలయ్యాయి.

మృతదేహాన్ని నాగర్‌కర్నూల్ దవాఖానకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఘటనపై కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు తెలిపారు.

## బీసీ గురుకులాల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నాగర్‌కర్నూల్, మార్చి 14 : జిల్లాలో మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో 6,7,8,9 తరగతిలో 2025-26విద్యా సంవత్సరానికి మిగిలిపోయిన సీట్ల భర్తీకోసం నోటిఫికేషన్ విడుదలైందని గురుకుల పాఠశాలల జిల్లా కన్వీనర్ ప్రశాంతి ప్రకటనలో తెలిపారు. బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో మిగిలిపోయిన సీట్లకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. ఈనెల 31వ తేదీ వరకు 150 ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 20వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని, దరఖాస్తు చేసుకునే విద్యార్థులు బోనఫైడ్, ఆధార్‌కార్డు, అభ్యర్థి ఫొటో, సంతకం, ఫోన్ నెంబర్, ఈ మెయిల్ ఐడీ, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవపత్రం ఉండాలని తెలిపారు. 6వ తరగతి ప్రవేశానికి 12 సంవత్సరాలు మించకూడదని, ఇందులో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రెండేండ్ల నడలింపు ఉంటుందని తెలిపారు.

## వక్ఫ్ బిల్లుపై చర్చ జరగాలి

కొల్లాపూర్, మార్చి 14 : మైనార్టీల ఆస్తులకు ఇబ్బందులు కల్గించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆవాజ్ కమిటీ కార్యదర్శి సలీం అన్నారు. శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. వక్ఫ్‌బిల్లు చర్చా కార్యక్రమాన్ని ఈనెల16న జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ఆవాజ్ కమిటీ రాష్ట్ర నాయకుడు ఎండీ జబ్బార్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కొల్లాపూర్ నుంచి మైనార్టీలు పెద్దఎత్తున పాల్గొనలన్నారు. కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్ కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ|| 530 Sft. 18-28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.
NT-337315

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748



హోలీ పండుగను జరుపుకొంటున్న అచ్చంపేట యూత్



ఊడ్గులకుంట తండాలో పాల్గొన్న ప్రజలు



అమ్రాబాద్ : పదరలో హోలీ ఆడుతున్న దృశ్యం



లింగాల మండలంలో హోలీలో పాల్గొన్న యువకులు

# ఉత్సాహంగా హోలీ

- రంగులు చల్లుకున్న యువకులు, మహిళలు, చిన్నారులు
- అంబరాన్ని తాకిన సంబురం

పట్టణాల్లో, పల్లె పల్లెలో హోలీ సంబురాలు గురువారం రాత్రి నుంచి శుక్రవారం వరకు అంబారాని అంటాయి. గురువారం రాత్రి జాముున కాముని దహనం కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆయా పట్టణ వీధుల్లో యువకులు పెద్ద ఎత్తున వచ్చి రంగులు చల్లుకుంటూ హోలీ జరుపుకున్నారు. గ్రామాల్లో సైతం వయస్సుతో నిమిత్తం లేకుండా పిల్లలు, పెద్దలు రంగులతో గడిపారు. కొల్లాపూర్‌లో హోలీ సంబురాల్లో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు..

- నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ



కొల్లాపూర్ పట్టణంలో హోలీ సంబురాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి



కల్వకుర్తి పట్టణంలో రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తున్న యువకులు



కల్వకుర్తిలో హోలీ ఆడుతున్న యువకులు.



కల్వకుర్తిలో హోలీ ఆడుతున్న చిన్నారులు.



కల్వకుర్తిలో రంగులు చల్లుకుంటున్న చిన్నారులు



నాగర్‌కర్నూల్‌లో హోలీ సంబురాల్లో పాల్గొన్న చిన్నారులు



తిమ్మాజిపేట: అప్పాజిపల్లిలో హోలీ ఆడుతున్న మహిళలు



నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో హోలీ సంబురాల్లో యువకులు



వెల్దండ మండలం పెద్దాపూర్‌లో హోలీ సంబురాల్లో యువకులు..



వంగూరు : రంగాపూర్‌లో పాల్గొన్న యువకులు



చారకొండలో హోలీ ఆడుతున్న యువత



కోడేరులో రంగులు చల్లుకుంటున్న యువకులు, చిన్నారులు



కోడేరు :బాడుగదిన్నెలో రంగులు చల్లుకుంటున్న యువకులు, చిన్నారులు



పెద్దకొత్తపల్లిలో హోలీ సంబురాలను నిర్వహించుకుంటున్న ప్రజలు



అచ్చంపేటలో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో హోలీ పండుగ సంబరాలు



నాగర్‌కర్నూల్‌లో నృత్యం చేస్తున్న చిన్నారులు



నాగర్‌కర్నూల్‌లో జిల్లా కేంద్రంలో..



బిజినేపల్లి : మమ్మాయిపల్లిలో హోలీ సంబురాల్లో పాల్గొన్న యువకులు

## ఎంపీటీసీ స్థానాలు పెంచాలి


బల్మూరు, మార్చి14 : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో మొత్తం 11 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయన్నారు. కాగా అదనంగా స్థానాలను పెంచాలని మండల ప్రజలు, యువకులు శుక్రవారం ప్రకటనలో కోరారు. మండల కేంద్రానికి ఒక్క స్థానం మాత్రమే ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో బల్మూరును రెండు ఎంపీటీసీలుగా, లేదంటే బల్మూరుతోపాటు అనంతవరం గ్రామానికి కలిపి బల్మూరు2 ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. కొండనాగుల ప్రస్తుతం రెండు స్థానాలు ఉన్నాయని లక్ష్మీపల్లి జీపీతో కొండనాగుల -3 ఎంపీటీసీగా ఏర్పాటు చేయాలన్నారు. నర్సాయపల్లి, మైలారం, అంబగిరి గ్రామాలతో మరో ఎంపీటీసీగా ఏర్పాటు చేయాలన్నారు. చెన్నారం, రామాజీపల్లి, వీరంరాజుపల్లి మాత్రమే ఎంపీటీసీగా పెట్టి, మహాదేవపూర్, పొలిశెట్టిపల్లి, రాంనాగర్‌కాలనీ, తోడేళ్లగడ్డ, తేల్జీర్‌గుడిసెలు, గోపాల్‌రావుతండా, పొలిశెట్టిపల్లి గ్రామాలను కలిసి రెండు ఎంపీటీసీలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. 11స్థానాలకు అదనంగా మరో 3స్థానాలు కొత్తగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## నేటి నుంచి ఒకపూట బడులు

కల్వకుర్తి రూరల్, మార్చి 14 : కల్వకుర్తి పట్టణం మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో నేటినుంచి ఒక పూట బడులను రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశానుసారం నిర్వహించాలని కల్వకుర్తి ఎంఈవో శంకర్‌నాయక్ శుక్రవారం తెలిపారు. మార్చి15 శనివారం నుంచి ఏప్రిల్ 23 తేదీవరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటలవరకు పాఠశాలలను నిర్వహించాలని ఆయన తెలిపారు.

# శంకుస్థాపనలకే పరిమితం!

- ఐదు నెలలు గడిచినా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పనులకు టెండర్లు పిలవని వైనం



స్కూల్‌కోసం భూమి పూజ, శంకుస్థాపన చేసిన దృశ్యం

మద్యం ప్రియులు పడేసిన బాటిళ్ళు

రాయిచేడ్‌లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం ఎంపిక చేసిన స్థలం

అచ్చంపేట రూరల్, మార్చి 14 : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్స్ పథకం ఐదునెలలు గడిచిన నిర్మాణ పనుల్లో ప్రగతి శూన్యమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ పథకం గత ఏడాది అక్టోబర్11న సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో కొడంగల్‌లో ప్రారంభించారు. నియోజకవర్గంలో ఉప్పునుంతల మండలం రాయిచేడు గ్రామంలో 26 ఎకరాల ప్రభుత్వ భూమిలో శంకస్థాపన, భూమి పూజ నిర్మాణ పనులను అక్టోబర్11న చేపట్టిన నేటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే వుంది. ప్రస్తుతం సేకరించిన స్థలంలో పోకిరీలు, మద్యంప్రియులు తాగిపడవేసిన మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల సరస్వతీ నిలయం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగ మారుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఆర్భాటాలకు హద్దులు లేని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైదని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఐదునెలలు గడిచిన టెండర్లు ఇప్పటివరకు పిలువలేదు. ఈ విషయంపై ఎంఈవో చంద్రశేఖర్‌ను వివరణ కోరగా స్కూల్‌టెండరు ప్రక్రియను చేపట్టి త్వరలో రూ.200కోట్ల నిధులను కేటాయించి స్కూల్ నిర్మాణ పనులను కలెక్టర్ చైర్మన్ గా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటారన్నారు. స్థలసేకరణ చేపట్టిన ప్రాంతంలో పగిలిపోయిన మద్యం సీసాలు, మల్టీవర్కర్ల ద్వారా తొలగిస్తామన్నారు.